శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

కుష్ఠు వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు విస్తృత చర్యలు

- జిల్లాలో కుష్ఠు వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని
- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 17, ప్రభాతవార్త : కుష్ఠు వ్యాధి కేసులను గుర్తించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమం నవంబర్ 17 నుండి 30 వరకు 14 రోజుల పాటు నిర్వహిస్తున్నందున, ప్రచారాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి గాను జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జాతీయ కుష్ఠు నిర్మూలన కార్యక్రమం ద్వారా కుష్ఠు వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు విస్తృత చర్యలు చేపట్టబడుతున్నాయన్నారు. ప్రతి గ్రామం, వార్డులో కుష్ఠు వ్యాధి పై అవగాహన కల్పిస్తూ, అనుమానిత కేసులను వెంటనే ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని ప్రజలను కోరారు. కుష్ఠు వ్యాధి పూర్తిగా నయమయ్యే వ్యాధి అని ప్రజలు భయపడవలసిన అవసరం లేదన్నారు. వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, స్థానిక నాయకులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ కుష్ఠ రహిత జిల్లా సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమంనకు సంబంధించిన వాల్ పోస్టర్లులను డియంహెచ్ఓ సుజాత ఇతర అధికారులతో కలసి కలెక్టర్ ఆవిష్కరించారు. డి యం హెచ్ ఓ సుజాత, జిల్లా టిబి నిర్మూలన అధికారి ఖాదర్ వలి, డి ఈ ఓ బాలాజీ రావు, ఐసిడియస్ పిడి హేమా సుజన్, సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, అక్టోబరు 17, ప్రభాతవార్త : మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి 14946 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 73.689 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్సికి 0, ఎన్ఎఫ్సికి 50, పెన్నా డెల్టాకు 0, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.993 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

సంపన్నులు సమాజ సేవలో భాగస్వాములు కావాలి

- ఇందుకూరుపేట సీహెచ్సీకి 40 లక్షల విలువ చేసే మెడికల్ ఎక్విప్మెంట్ అందజేసిన రెడ్డి ల్యాబ్స్
- కోవూరు నియోజకవర్గ అభివృద్ధిలో రెడ్డి ల్యాబ్స్, భాగస్వామ్యం కావాలి
- నేను, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి ప్రజా సేవ చేసేందుకే రాజకీయాలలోకి వచ్చాం
- ఎమ్మెల్యే అయ్యాక వీపీఆర్ ఫౌండేషన్ సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించాం
- త్వరలో ఉదయగిరి నుంచి ఉచిత కంటి పరీక్షల కోసం వీపీఆర్ నేత్ర ప్రారంభించబోతున్నాం
- తీర ప్రాంత వాసులకు వైద్య సేవలందించే మైపాడు పీహెచ్సీని 3 కోట్ల 50 లక్షల సీఎస్ఆర్ ఫండ్స్తో ప్రారంభించబోతున్నాం
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

ఇందుకూరుపేట, అక్టోబర్17, ప్రభాతవార్త ప్రజా సేవ చేసేందుకే రాజకీయాలలోకి వచ్చామని సంపన్నులు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఇందుకూరుపేట మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో రెడ్డి ల్యాబ్స్ వారు అందజేసిన ఫిజియోథెరపి, డెంటల్ ప్రిడియాట్రిక్ తదితర విభాగాలకు సంబంధించి 40 లక్షల విలువ చేసే మెడికల్ ఎక్విప్మెంట్స్ ఆమె ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ఇందుకూరుపేట ప్రభుత్వ హాస్పిటల్కు అత్యాధునిక వైద్య పరికరాలు అందజేసిన రెడ్డి ల్యాబ్స్ సంస్థకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. కోవూరు నియోజ కవర్గ అభివృద్ధికి రెడ్డి ల్యాబ్స్ సంస్థ సహకరించా లని ఆ సంస్థ ప్రతినిధులను కోరారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందాక కోవూరు నియోజకవర్గం లో వీపీఆర్ ఫౌండేషన్ ప్రాతిష్మాత్మ కంగా చేపట్టిన క్యాన్సర్ పరీక్షల గురించి ప్రస్తావిం చారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో వీపీఆర్ నేత్ర అనే బృహత్తర కార్యక్రమాన్ని తలపెట్టామన్నారు. ఉదయగిరి నుంచి ప్రారంభించి తదుపరి కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తామని అవసరమైతే కళ్ళకు సంబంధించిన శస్త్ర చికిత్సలు చేయిస్తామన్నారు. వీపీఆర్ నేత్ర పేరిట నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షల శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన ్నారు. తీర ప్రాంతమైన మైపాడు పరిసర గ్రామాల మత్స్యకారుల వైద్య సేవల కోసం శిధిలావస్థకు చేరిన మైపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీ వేమిరెడ్డ సహకారంతో 3 కోట్ల 50 లక్షల సీఎస్ఆర్ నిధులతో త్వరలోనే ఆధునీకరణ పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి వెల్లడించా రు. ఇందుకూరుపేట ప్రభుత్వ ఆసుపత్రిలోని అత్యా ధునిక వైద్య సదుపాయాలను ప్రజలు సద్వినియో గం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ జయలక్ష్మీ, ఎమ్మార్వో గోపికృష్ణ, ఎంపీడీవో నాగేంద్రబాబు, ఇందుకూరుపేట పీహెచ్సీ సూపరింటెండెంట్ సునీల్ కుమార్, ఇందుకూరు పేట టీడీపీ అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్రెడ్డి, రావిళ్ళ వీరేందర్ నాయుడు, కోడూరు కమలాకర్ రెడ్డి, చెంచు కిషోర్ యాదవ్, దేవిరెడ్డి రవీంద్రారెడ్డి, సూదలగుంట నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ఎంప్లాయిస్ గ్రీవెన్స్ సెల్ లో కమిషనర్

నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త : నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహించే ఎంప్లాయిస్ గ్రీవెన్స్ సెల్ ను శుక్రవారం నిర్వహించారు. కమిషనర్ వై.ఓ నందన్ ఉద్యోగుల సమస్యల పరిష్కార వేదికలో పాల్గొని వినతి పత్రాలను స్వీకరించారు. వివిధ అంశాలపై ఉద్యోగుల నుంచి అందుకున్న విజ్ఞప్తులకు నిర్దిష్ట సమయంలోపు పరిష్కారం అందజేయాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. కార్యక్రమంలో సెక్రటరీ శ్రీలక్ష్మి, టి.పి.ఆర్.ఓ. వాసు బాబు,మేనేజర్ రాజేశ్వరి, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా ఇష్టారాజ్యంగా నిర్మాణాలు

- ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు

కోవూరు, అక్టోబరు 17 ప్రభాతవార్త : చేపట్టే పనులకు అనుమతి లేదు. తమ ఇష్టానుసారంగా మెట్లు పగలగొట్టేశారు.. గత రెండు రోజులుగా తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని ఇనమడుగు గ్రామ పంచాయతీ ప్రజలు శుక్రవారం తీవ్రస్థాయిలో గ్రామ పంచాయతీపై దుమ్మెత్తి పోశారు. కనకదుర్గమ్మ గుడి ప్రాంతంలో ఇటీవల అనుమతి లేకుండా కాలువలు నిర్మించారని, కనీసం తమకు మాట మాత్రమైనా చెప్పకుండా మెట్లను ఇష్టానుసారంగా కూల్చి వేశారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా చేపట్టిన పనులు కూడా నాసిరకంగా ఉన్నాయని, ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు కళ్లు మూసుకుని కూర్చున్నారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అసలు చేపట్టిన ఈ పనికి అనుమతి ఉందా అంటే సంబంధిత పంచాయతీ కార్యాలయంలో సమాదానం చెప్పే నాధుడే లేరన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఇనమడుగు గ్రామ పంచాయతీ వైపు పరిశీలిస్తే అనేక అవకతవకలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు.

సమష్టి కృషితోనే వెట్టిచాకిరి వ్యవస్థ నిర్మూలన సాధ్యం

జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు

నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 17, ప్రభాతవార్త : శుక్రవారం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో వెట్టి చాకిరి కార్మికుల నిర్మూలన కోసం ఏర్పడిన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. గత సమావేశంలో వెట్టిచాకిరి నిర్మూలన కోసం తీసుకున్న చర్యలు, వెట్టిచాకిరి కార్మికులకు కల్పించాల్సిన ఉపాధి, పునరావాస కల్పనకు తీసుకున్న చర్యలను డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ సిహెచ్ విజయ్కుమారరెడ్డి కమిటీసభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో ఇటుకబట్టీలు, పరిశ్రమలు, వ్యాపార దుకాణాలు, రొయ్యలు, చేపల గుంటలు, రైసుమిల్లులు, హోటళ్ల మొదర్కలైన ప్రదేశాల్లో కమిటీ సభ్యులు ఆకస్మిక తనిఖీలు చేసి వెట్టిచాకిరి బాధితులను గుర్తించాలని, వారికి మెరుగైన ఉపాధి, సంక్షేమం అందించేందుకు సత్వర చర్యలు చేపట్టాలన్నారు. కనీస వేతనం చెల్లించకపోవడమే కాకుండా శారీరక శ్రమను దోచుకోవడం, ఆర్థిక స్వేచ్ఛను హరించడం, బందీలుగా పనిచేయించడం వెట్టిచాకిరి కిందకు వస్తాయన్నారు. వెట్టి చాకిరి వ్యవస్థలోని కార్మికులను గుర్తించడంలో అధికారులు ముఖ్య పాత్ర పోషించాలన్నారు. వెట్టిచాకిరి బాధితులను గుర్తించడం తదుపరి తీసుకోవలసిన చర్యలు గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. వెట్టి చాకిరి కార్మికులను గుర్తించి వారికి పునరావాసం కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. చట్టప్రకారం సంబంధిత యాజమాన్యాలపై చర్యలుంటాయ న్నారు. జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి వెట్టిచాకిరి నుంచి బాలలను, కార్మికులను విముక్తి చేసే మంచి కార్యక్రమంలో మానవతాదృక్పథంతో తమవంతు కృషి చేయాలని కోరారు. వెట్టిచాకిరి నుంచి విముక్తి పొందిన బాలురకు ఒక సర్టిఫికెట్ అందించి పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వాలు తోడ్పాటు అందిస్తాయని, అనేక సంక్షేమ పథకాలు వున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సోషల్వెల్ఫేర్ డిడి శోభారాణి, డిఎంఅండ్హెచ్వో డాక్టర్ సుజాత, డిఆర్డిఎ పిడి నాగరాజకుమారి, ఎల్డిఎం మణిశేఖర్, డిఈవో బాలాజీ రావు,ఐటిడిఎ పివో మల్లికార్జునరెడ్డి, ఆత్మకూరు ఆర్డీవో పావని, ఎఎస్ఐ వై.శ్రీహరి, కమిటీ సభ్యులు బషీర్, సుదర్శన్, దాసరి పోలయ్య, సత్యవతమ్మ, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

2029 కి సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేద్దాం

- కమిషనర్ వై.ఓ నందన్

నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 17, ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని నిరక్షరాస్యులైన వయోజనులను గుర్తించి, వారందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వర్తించి, 2029 నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు కృషి చేయాలని కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహణలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర (న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం) కార్యక్రమంలో భాగంగా నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ కాన్ఫరెన్స్ హాల్ విభాగంలో స్వయం సహాయక బృందాలతో సమీక్ష సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిర్దేశాల మేరకు అండర్స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ (యు ఎల్ ఎల్ ఎ ఎస్) అమలులో భాగంగా అక్షర ఆంధ్ర అక్షరాస్యత కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు.కార్యక్రమం అమలులో భాగంగా నగర వ్యాప్తంగా నిరక్షరాస్యత ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, వయోజన విద్య అందించాల్సిన వ్యక్తుల వివరాలను సేకరించాలని సూచించారు. మెప్మా విభాగం నుంచి ఉపాధ్యాయులను ఎంపిక చేయడంతో పాటు, పి 4 కార్యక్రమం అమలులో భాగంగా మార్గదర్శకులుగా మారిన ప్రజల నుంచి స్వచ్ఛందంగా బోధన అందించే వ్యవస్థను రూపొందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గుర్తించిన ప్రజలందరికీ వయోజన విద్యకు అవసరమైన శిక్షణ తరగతులు నిర్వహించేందుకు అవసరమైన ఉల్లాస్ మొబైల్ యాప్, దీక్ష పోర్టల్ తదితర అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామని తెలిపారు.

నెలవారీ సమీక్ష సమావేశాలను అధికారులు అందరితో నిర్వహించి పురోగతిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదించేలా అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సమీక్షా సమావేశంలో నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, అడల్ట్ ఎడ్యుకేషన్ నోడల్ ఆఫీసర్ మస్తాన్ రెడ్డి, మెప్మా ఏ.ఓ సుధాకర్, సూపర్వైజర్ లు రాజశేఖర్, కృష్ణ కిషోర్, స్వయం సహాయక బృందాల సభ్యులు, మెప్మా ఆర్.పి లు పాల్గొన్నారు.

జీఎస్టీ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలి

- సమాజంలో ప్రతి వర్గానికి జీఎస్టీతో లాభం జరుగుతుంది
- వ్యవసాయ యంత్రాలు, పరికరాల ధరలు తగ్గాయి
- ఉప్పు, పప్పు, సబ్బులు, షాంపులు, పేస్టులు తదితర నిత్యవసర సరుకుల ధరలు తగ్గడంతో సామాన్యులకు ఊరట
- ఆక్వా కల్చర్కు చెందిన ఇన్పుట్పై 12 ఉన్న జీఎస్టీ 5% శాతానికి తగ్గింది
- జీఎస్టీ 2.0 లాభాల గురించి అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

ఇందుకూరుపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త జీఎస్టీ 2.0 సంస్కరణలతో పన్నుల విధానాన్ని సులభతరమైన ప్రజలకు ప్రత్యక్ష లాభాలు పెరిగి వ్యాపారులప పన్నుల భారాన్ని తగ్గిందన్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి. ఇందుకూరుపేట మండల కేంద్రంలో ఆమె వ్యాపారస్తులు, రైతులకు జీఎస్టీ 2.0 ప్రయోజనాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ట్రాక్టర్లపై 12% శాతం ఉన్న జీఎస్టీ 5 శాతానికి తగ్గడంతో వ్యవసాయ రంగానికి ఎంతో మేలు జరిగిందన్నారు. హార్వెస్టర్, రోటావేటర్ లాంటి వ్యవసాయ పరికరాలు, ఫర్టిలైజర్స్, పురుగు మందులపై గతంలో 12% శాతం 18% శాతం ఉన్న జీఎస్టీ ఇప్పుడు 5% శాతానికి తగ్గడంతో రైతాంగం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. రొయ్యల సాగుకు అవసరమైన డీజిల్ ఇంజన్లు, ఏరియేటర్లు, స్పింక్లర్లపై 12%శాతం ఉన్న జీఎస్టీ 5% శాతానికి తగ్గిందన్నారు. చేపల, రొయ్యల చెరువుల్లో నీటి నాణ్యతకు ఉపయోగించే అమ్మోనియా వంటి రసాయనాలు ఇతర మినరల్స్పై ఉన్న 12 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గించి ఆక్వా రంగానికి అండగా నిలిచారన్నారు. ఆక్వా కల్చర్కు చెందిన చాలా ఇన్పుట్పై 12 ఉన్న జీఎస్టీని 5% శాతానికి తగ్గించి ఆక్వా రంగాన్ని ఆదుకున్న ప్రధాని మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడులకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఉప్పు, పప్పు, సబ్బులు, షాంపులు, పేస్టులు తదితర నిత్యవసర సరుకుల ధరలు తగ్గడంతో పేద, మధ్య తరగతి వర్గాల నెల వారి బడ్జెట్లో నెలకు 3 నుంచి 5 వేల రూపాయలు ఆదా అవుతున్నాయన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా సమాజంలోని ప్రతి వర్గానికి మేలు జరిగిందన్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ విజయ లక్ష్మీ, జీఎస్టీ కావలి జోన్ అధికారి జ్యోతి, తహసీల్దార్ గోపికృష్ణ, ఎంపీడీవో నాగేంద్ర, ఇందుకూరుపేట టీడీపీ అధ్యక్షులు పవన్ కుమార్రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్రెడ్డి, కోడూరు కమలాకర్రెడ్డి, రావెళ్ల వీరేంద్ర నాయుడు, చెంచు కిషోర్ యాదవ్, దేవిరెడ్డి రవీంద్రారెడ్డి, సూదలగుంట నాగార్జున, బాబు, బీజేపీ నాయకులు కైలాసం శ్రీనివాసులు రెడ్డి, జనసేన నాయకులు గుడి హరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా బాణసంచా తయారీ, విక్రయించే వారిపై కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల

నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 17, ప్రభాతవార్త : జిల్లాలో బాణసంచా తయారీ, విక్రయాలు చేసేవారు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండి, ప్రభుత్వ నియమ నిబంధలకు లోబడి బాణసంచా విక్రయించాలని, అతిక్రమించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బాణసంచా తయారీ కేంద్రాలు, స్టోరేజ్ గోడౌన్స్, నిల్వ, మందు గుండు సామాగ్రి విక్రయించే దుకాణాలను పరిసర ప్రాంతాల భద్రతాపరమైన ప్రామాణికలను పాటిస్తున్నారా లేదా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీసు అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఉల్లంఘనల తీవ్రతను బట్టి, జరిమానా, లైసెన్స్ రద్దు, లేదా కారాగార శిక్ష వరకు విధించబడవచ్చని హెచ్చరించారు. తయారీ చేసే టపాకాయలు బిఐఎస్ ద్వారా నిర్దేశించబడిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలన్నారు. నిల్వ ప్రదేశాలు అగ్ని ప్రమాదాన్ని నివారించడానికి తగిన విధంగా ఉండేలా చూసుకోవాలన్నారు. సరఫరా చేసేటప్పుడు టపాకాయలు పాడైపోకుండా లేదా దెబ్బతినకుండా ఉండేలా సరైన ప్యాకేజింగ్, రవాణా పద్ధతులు అనుసరించబడాలని సూచించారు. అమ్మకం చేయబడే టపాకాయలు తేదీ గడువు దాటినవి కాకుండా, నాణ్యత కలిగినవిగా ఉండేలా చూసుకోవాలన్నారు. కస్టమర్లకు టపాకాయల ఉపయోగం సంబంధిత భద్రతా సూచనలు అందించబడాలని, ఆయా కేంద్రా లలో పనిచేసే వారికి ప్రమాద సమయంలో తీసుకోవలసిన చర్యలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాణసంచా అక్రమ విక్రయాలు, తయారీ, నిల్వల సమాచారాన్ని ఉంటే స్థానిక పోలీసులకు లేదా పోలీస్ డయల్ 112 ద్వారా పోలీసులకు తెలియచేయాలని సూచన. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.

విద్యుత్ ఘాతంతో ఇంటర్ విద్యార్థి మృతి

కావలి, అక్టోబర్ 17, ప్రభాతవార్త : విద్యుత్ ఘాతంతో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి బోయిన దత్తాత్రేయ (17) మృతి చెందడం జరిగింది. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు కావలి రూరల్ మండలం, రాజువారి చింతలపాలెం గ్రామానికి చెందిన బోయిన మాల్యాద్రి కుమారుడు కావలి శ్రీ సాయికో ఆపరేటివ్ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతూ ఉన్నాడని తెలియజేశారు. తన తల్లి అమీనా గత 15 రోజుల క్రితం మృతి చెందడం జరిగిందని గురువారం వారి స్వగృహంలో జరిగిన వారి తల్లి ఉత్తర క్రియలలో పాల్గొనడం జరిగిందని తెలియజేశారు. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో నీళ్ల మోటర్ కు నీళ్లు రావడంలేదని మోటర్ విప్పదీసి చూస్తుండగా ఒకసారిగా విద్యుత్ షాక్ కు గురై మృతి చెందడం జరిగిందని తెలియజేశారు. కావలి రూరల్ ఎస్సై బాజీ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెచ్చగొట్టే పోస్టులపై చట్టపరమైన చర్యలు అనివార్యం
జిల్లా యస్పి అజిత వేజెండ్ల

నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 17, ప్రభాతవార్త : సోషల్ మీడియా వేదిక ద్వారా వ్యక్తులు, వ్యవస్థల మధ్య విభేదాల సృష్టించేలా పోస్టులు పెడితే బిఎన్ఎస్ 353 (2) (3) సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పోలీస్ శాఖను అపఖ్యాతి పరిచేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, వాస్తవాలను దాచి తప్పుడు సమాచారం లేదా అసత్యాలను దుష్ప్రచారం చేసే వ్యక్తులు, అకౌంట్లు లేదా హ్యాండిల్స్ పై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వివాదాలు, ఘర్షణలకు దారి తీసే సున్నితమైన అంశాలతో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సహాయంతో ఫేక్ కంటెంట్ క్రియేట్ చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. చట్టపరమైన సమాచారాన్ని పంపే ముందు నిజానిజాలు నిర్ధారించుకోవాలని లేకపోతే వారికి చట్టపరమైన చిక్కులు తప్పవని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాలు నిర్మాణాత్మకమైన, నిజాయితీతో కూడిన సమాచార మార్పిడికి వేదికగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.

కిశోర బాలికలు పౌష్టికాహారం తప్పక తీసుకోవాలి

కోవూరు, అక్టోబరు 17 ప్రభాతవార్త : కోవూరు మండలం ఇనమడుగు సెక్టార్ పరిధిలోని లేగుంటపాడు ఉన్నత పాఠ శాలలో కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆ ధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినో త్స వం వేడుకలను శుక్రవారం ఘనం గా నిర్వహించారు. ఈ సం ంర్భంగా కోవూరు ఐసీడీఎస్ సీడీపీవో శారద మాట్లాడుతూ ప్రధానంగా అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న తల్లులకు బాల్య వివాహాలపై తప్పక అవగాహన కల్పించేలా దృష్టి పెట్టాలన్నారు. 18 సంవత్స రాలు నిండిన తర్వాత మాత్రమే వివాహం చేయాలన్నారు. చిన్న వయస్సులోనే వివాహం చేయడం వలన బాలికల్లో ఎదుగుదల లేక ఐరన్ లోపం కారణంగా కాన్పులు కూడా కష్టమయ్యే పరిస్థితి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తప్పనిసరిగా బాల్య వివాహాలపై తల్లులు అవగాహన చేసుకోవాలన్నారు. కిశోర బాలికలు రక్తహీనత లేకుండా బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల, అంగన్‌వాడీ కార్యకర్తలు అపర్ణ, మనీషా, భవాని, ఉపాధ్యాయులు, కిశోర బాలికలు ఉన్నారు.

న్యాయ మూర్తిపై తిరగబడిన వారిపై చర్యలు ఏవి

కలువాయి అక్టోబర్ 17 ప్రభాతవార్త : సుప్రీం కోర్టు న్యాయమూర్తి బిఆర్ గవాయిపై బూటు విసిరిన రాకేష్ కిషోర్‌పై చర్యలు తీసుకోవాలని ఎంఆర్‌పిఎస్ నాయకు లు శుక్రవారం కలువాయిలో నిరసన తెలి పారు. తహసిల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపి వారు మాట్లాడుతు ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్య క్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ కార్య క్రమాన్ని నిర్వహించడం జరిగిందని వారు తెలి పారు. అక్టోబర్ 7 న న్యాయ మూర్తిపై తిరుగుబాటు చేసిన వారిపై ఇప్పటి వరకు చర్యలు ఏవి అని అన్నా రు. అతనిపై చర్యలు తీసుకోకపోవడం పట్ల ఎవ్వరి హస్తం ఉందో తెలియడంలేదని తక్షణం అతనిని అరెస్టు చేయాలని తహసిల్దారు వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. దళితులపక్షణ ప్రభుత్వాలు నిలబడాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌పి నియోజకవర్గం ఇంచార్జి చింతకుంట అంకయ్య మాదిగ ఎంవిఎస్ జిల్లా కార్యదర్శి సిహెచ్ నరస య్య,ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు దండు బార్గవ్,మంగళ రాజకుమార్, దండు ప్రసాద్,పూలేరామకృష్ణ తదితరులు పాల్గోన్నారు.

చెరువును తలపిస్తున్న వర్షపు నీటి పరిశీలన

రాపూరు,అక్టోబరు17ప్రభాతవార్త : మండల కేంద్రమైన రాపూరులోని పడమరవీదిలో చిన్న పాటి వర్షానికే నిరు బయటకు వెల్ల వీలు లేక చెరువును తలపిస్తున్న ప్రదేశాన్ని శుక్రవారం రాపూరు తహశిల్దార్ లక్ష్మీకాంతం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నీరు ఏ విదంగా బయటకు వెలుతుంది,ఇప్పుడు ఎందుకు వెల్లడం లేదన్న విషయాలను పరిశీలించారు.గతంలో ఈ వీదిలో నుండి కోనేటిలోకి నీరు వేల్లే విదంగా రోడ్డుకి కింద బాగన పైపులు వుండేవని క్రమేపి కోనేరు అక్రమణలకు గురికావడంతో నీరు వేల్లేందుకు దారి లేక ఈ రోడ్డు పెంచలకోన రోడ్డుకంటే పూర్తిగా కిందకు వుండి పోవడంతో నీరు వెల్లే దారి లేక వర్షం పడిన 10 రోజులు వరకు ఈ నీరు ఇక్కడే నిల్వ వుంటుందని తద్వారా ఇక్కడ దోమలు చేరుకోని అంటు వ్యాధులు ప్రభలడంతో పాటు ఈ రోడ్డును వెల్లే వీలు కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. వర్షపు నీటిని ఎవిదంగా తోలగించాలి అన్న విషయాలను ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి వర్షపు నీటిని తోలగిస్తామన్నారు. ఈయన వెంట గ్రామ రెవెన్యూ అధికారి సందీప్ వున్నారు.

1 రూపాయికే నాణ్యమైన 4జీ సేవలు

నెల్లూరు అగ్రికల్చర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త : ఉమ్మడి నెల్లూరు జిల్లాలో బీఎస్ఎన్ఎల్ టెలికాం 4జీ సేవలను వినియోగదారుల కోసం మరో మారు ఉచితంగా అందిస్తోంది. దీపావళి కానుకగా నూతన వినియోగదారుల కోసం శుక్ర వారం నుంచి ఈ ప్లాన్‌ను అందిస్తున్నట్లు సంస్థ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సి.అమ రేంద ర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 249 రూపాయలు 4 జీ ప్లాన్ సిమ్‌ను 1 రూపాయికే అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్లాన్ ద్వారా అపరిమిత వాయిస్ కాల్స్‌తో పాటు ప్రతి రోజు హై స్పీడ్ 2 జీబీ డేటాను అందిస్తున్నట్లు తెలిపారు. 100 ఎస్ఎంఎస్‌లు నెల రోజుల పాటు పొందే అవకాశం ఉందన్నారు. ఈ సదవకాశం నవంబర్ 15వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. అంతే కాకుండా బీఎస్ఎన్ఎల్ సిల్వర్ జూబ్లి ప్లాన్, ఎఫ్‌టీటీహెచ్‌లో 629 రూపాయలకే అపరిమిత ఎంటర్‌టైన్‌మెంట్ పొందవచ్చని వెల్లడించారు. వినియోగదారులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో ఉచిత రక్తపరీక్షలు

కావలి, అక్టోబర్ 17, ప్రభాతవార్త: కావలి పట్టణం, వెంగళరావు నగర్ లోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలుర ఆవాస పాఠశాలలో కావలి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత గ్రూపు నిర్ధారణ మరియు హీమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. కావలి ఆర్డీఓ యం సన్నీ వంశీకృష్ణ ఆదేశం మేరకు పాఠశాల ప్రిన్సిపాల్ యన్. శ్యాం సుధాకర్ ఆధ్వర్యంలో 140 మంది విద్యార్థులకు రక్త గ్రూపు నిర్ధారణ మరియు రక్తంలో హీమోగ్లోబిన్ శాతం పరీక్షలు నిర్వహించడం జరిగింది.వీరిలో ముగ్గురు విద్యార్థులకు హీమోగ్లోబిన్ శాతం కనీసం కంటే తక్కువ ఉండడంతో వారికి తదుపరి వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స మరియు మందులు అందజేస్తామని కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ రక్తకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర న్యాయవాదుల కౌన్సిల్ ఎన్నికల ధరావత్తు తగ్గించాలి

కావలి, అక్టోబర్ 17, ప్రభాతవార్త: త్వరలో జరగబోవు రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాలలో న్యాయ వాద వృత్తిని కొనసాగిస్తున్న న్యాయ వాదులు, మధ్య తరగతికి చెందిన, ఆర్థిక స్థోమత తక్కువ కలిగిన న్యాయ వాదులు రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలలో పోటీ చేయాలంటే దరావత్తు ఫీజు అధికంగా వుండడం వల్ల ఉత్సాహవంతులైన న్యాయవాదులకు అధిక ధరావత్తు ఫీజు కష్టతరమయ్యే అవకాశం వుంటుంది అని సామాజిక కార్యకర్త మరియు న్యాయవాది ఐ.సాయి ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు తక్షణమే స్టేట్ బార్ కౌన్సిల్ వారు ఎలక్షన్ దరావత్తు ఫీజును తగ్గించి ఎలక్షన్స్ లో పోటీ చేసేందుకు అందరి న్యాయ వాదులకు అవకాశం కల్పించాలనికోరారు. న్యాయవాదులు తమ వృత్తిలో అనేక క్లిష్ట సమస్యలు ఎదురవుతున్నాయని దీనిని దృష్టి లో పెట్టుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయ వాదులకు రక్షణ చట్టంతీసుకు రావాలి అని కోరారు.

వివాహ వేడుకలకు హాజరైన వేమిరెడ్డి

నెల్లూరు అక్టోబర్ 17, ప్రభాతవార్త-వైద్యం : తన ఆప్తమిత్రుడు సుగుణ కుమార్ రెడ్డి చెల్లెలి కుమార్తె వివాహ మహోత్సవ వేడుకలకు నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి హాజరయ్యారు. శుక్రవారం పట్టణంలోని ఆర్ఎస్ఆర్ కళ్యాణ మండపంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులు భార్గవ మేఘన, వినయ్ కుమార్‌రెడ్డిలను వేమిరెడ్డి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు భార్గవ మేఘన వినయ్ కుమార్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని విజయ భాస్కర్ రెడ్డి ఆకాంక్షి ంచారు. ఈ వివాహ వేడుకల్లో ఆయనతోపాటు పలువురు సహచరులు స్నేహితులు పాల్గొన్నారు..

శ్రీరామ చంద్రుడు సాక్ష్యాత్తు పరబ్రహ్మ స్వరూపుడు

కోవూరు, అక్టోబరు 17 ప్రభాతవార్త : కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ సత్యానంద ఆశ్రమంలోశ్రీ శివానంద గిరి మాతాజీ ఆధ్వర్యంలో రామాయణ మహా కావ్యంపై భక్తులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీరామ చంద్రుడు కేవలం మానవ మాత్రుడు కాదని సాక్ష్యాత్తు పరబ్రహ్మ స్వరూపుడని .సీతామహాదేవి ఆంజనేయ స్వామితో వివరించిందన్నారు. మన లాగే శ్రీరామ చంద్రుడికి శరీరం ఉండవచ్చు.గుణములు ఉండవచ్చు కానీ ఆయన గుణాతీతం అంటే ఈ ప్రపంచానికి అఖండ మైనటువంటి పరబ్రహ్మ తత్వం ఉందని భక్తులకు తెలియజేశారు. ఈ పరబ్రహ్మ తత్వాన్ని తెలుసుకో వాలంటే ప్రపంచం మీద ఉన్న దృష్టిని మళ్లించుకోవాలన్నారు. ఒక విత్తనం ఏ విధంగా పెరిగి పెద్ద అయి వృక్షమై చివరకు అది శిథిలమైపోతుందన్నారు. అనేక విధాలుగా ఉపయోగపడి చివరకు అది కూడా జీర్ణమైపోతుందో అదేవిధంగా ఈ ప్రపంచం కూడా క్రమంగా నశించే తత్వం కలిగి ఉంటుందన్నారు. అనంతరం ఆలయ పీఠాధిపతి శ్రీ శ్రీహరి తీర్థ స్వామీజీ మాతాజీ చెప్పిన విశేషాలను భక్తులు పూర్తిగా ఆకళింపు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ పురుషోత్తమ తీర్థ స్వామీజీ, రామకృష్ణ తీర్థ స్వామీజీ, ఆశ్రమ కార్యదర్శి నాగేశ్వరరావులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రేషన్ కార్డుల పంపిణీని పూర్తి చేయండి

వరికుంటపాడు, అక్టోబర్ 17, ప్రభాత వార్త : ఈనెల 25వ తేదీ లోపు నూతన రేషన్ కార్డులు పంపిణీని పూర్తి చేయాలని డిప్యూటీ తహసీల్దార్ నిమ్మల చెంచయ్య తెలిపారు. శుక్ర వారం స్థానిక తహసీల్దార్ కార్యాల యంలో రేషన్ డీలర్లతో సమావేశాన్ని నిర్వహించారు. మండలంలో మిగిలి ఉన్న రేషన్ కార్డులను ఈకేవైసీ ద్వారా ఈనెల 25వ తేదీ లోపు లబ్దిదారులకు అందజేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరికి రేషన్ అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

కండలేరులో 59.990 టీయంసీల నీటిమట్టం

కండలేరుడ్యాం(రాపూరు),అక్టోబరు17ప్రభాతవార్త : మండలంలోని కండలేరు జలాశయంలో శుక్రవారం ఉదయం నాటికి జలాశయంలో 59.990 టీయంసీల నీటిమట్టం నమెదు అయినట్లు కండలేరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.అనీల్ కుమార్‌తెలిపారు. సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా జలాశ యం లోకి 3790 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వుండగా ,జలా శయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 2460 క్యూ సెక్కులు, హైలెవల్ కెనాల్ నుండి 200 క్యూసెక్,లో లేవల్ స్లూయిస్ ద్వారా 40 క్యూసెక్కుల చోప్పున మొత్తం 2700 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

దేవీప్యా జన్మదినానా స్వాములకు అన్నదానం

రాపూరు,అక్టోబరు17ప్రభాతవార్త : మండల కేంద్రమైన రాపూరుకు సమీపంలోని మద్దెల మడుగు సెంటర్‌లో వున్న శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో సిద్దవరం గ్రామనికి చెందిన ఈగా దివాకర్ రెడ్డి,పద్మావతి దంపతుల కుమార్తె దేవీప్యా రెడ్డి ప్రథమ జన్మదినం సందర్భంగా అయ్యప్ప మాలాదారణ దీక్ష స్వాములకు శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలు స్వామి వారి ఆలయంలో పూజలు నిర్వహించారు.అనంతరం మాలాదరణ చేసిన స్వాములకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అన్నదాన కార్యక్రమం నిర్వహించిన దాతలకు ఆలయ కమిటీ ఘన సత్కారం నిర్వహించారు. ఆలయ అర్చక స్వామి రాము మిశ్ర వేదమంత్రాలతో ఆశీర్వచనాలు ఆందజేశారు. ఈ అన్నదాన కర్యక్రమంలో దాత కుటుంబ సభ్యులతో పాటు పలువురు దేవస్థానం కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు వున్నారు.

రైతు సమస్యలను తమ పత్రికలో ప్రస్తావించిన మొదటి వ్యక్తి నెల్లూరు శ్రీరామమూర్తి

నెల్లూరు అగ్రికల్చర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త : జర్నలిజంలో విలువలు పాటిస్తూ రైతు సమస్యలపై ప్రధానంగా ప్రస్తావించిన మొదటి వ్యక్తి నెల్లూరు శ్రీరామమూర్తి అని, అలాంటి వారి ఆశయాలను మేధావులు అందరూ కొనసాగించాలని బీజేపీ నేత మిడతల రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో రైతు సమస్యలను ప్రచురించే ఏకైక పత్రికగా జమీన్ రైతుకు ఆయన గుర్తింపు తెచ్చారని వివరించారు. నటరత్న పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు రాజకీయ ప్రవేశం చేయనున్నారని, రెండేళ్లకు ముందే తమ పత్రికలో ప్రకటించారని గుర్తు చేశారు. ప్రభుత్వ తప్పిదాలను పత్రికా స్వేచ్ఛ ద్వారా ఎత్తిచూపుతూ జర్నలిజంలో ఆయన మేలిమి రత్నంగా నిలిచారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రామలింగేశ్వర స్వామి దేవస్థానచైర్మన్గా శరత్

వెంకటాచలం, అక్టోబరు 17, ప్రభాతవార్త: మండల పరిధిలోని పూడిపర్తి గ్రామంలో ఉన్న శ్రీ రామలిం గేశ్వర స్వామి దేవస్థాన చైర్మన్ గా ఈపూరు శరత్ బాబును నియమించారు.శుక్రవారం దేవస్థానంలో ఈపురు శరత్ బాబు చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సోమిరెడ్డి సహకారంతో దేవాలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని శరత్ బాబు తెలిపారు.కమిటి సభ్యులుగా కావలి జయమ్మ,ఆలపాక సుమ ,ఏటూరు వెంకటేశ్వర్లు,కందా అంజి బాబు,పుత్తూరు సునీత,ఇరగరాజు స్వరూప,మాణికల సుధ ఎక్స్ అఫిషియోసభ్యులు కందా మోహన్ రావు కమిటి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టరు సిహెచ్.శ్రీనివాస బాబు మరియు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎన్.శ్రీధర్ నాయుడు గ్రామ పెద్దలు ఇ.రామకృష్ణారెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీమంత్రి

విడవలూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త : విడవ లూరు గ్రామానికి చెందిన కడివేటి శ్రీనివాసులు రెడ్డి కుమార్తె కావ్య, ఆదర్శ్ ల వివాహానికి నెల్లూ రు నగరం మైపాడు గేట్ బంగ్లా తోట లోని ఉన్న డిజిపి కళ్యాణ మండపంలో జరుగుతున్న కళ్యాణ మహోత్సవంలో మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పి ఎస్ సి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

శ్రీగంధం చెట్లను నరికిన గుర్తు తెలియని వ్యక్తులు

ఉదయగిరి, అక్టోబర్ 17, ప్రభాతవార: ఉదయగిరి మండల పరిధిలోని కొండాయపాలెం పంచా యతీలో గల గానుగపెంటపల్లి గ్రామానికి చెందిన నారాయణరెడ్డి తన పొలంలోని శ్రీగంధం చెట్లను గుర్తు తెలియని దుండగులు నరికివేశారని ఆయన వా పోయారు. రాత్రులు ఎంతనిగా ఉంచిన దీనికి అడ్డుకట్ట పడటం లేదన్నారు. పోలీసులు స్పందించి తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ విధంగానే సంవత్సరానికి ఒక సారి ఈ పొలంలో జరుగుతుందని పోలీసులు నాకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ ముందర పొట్టెమ్మ తల్లి ఉత్సవాలు

కావలి, అక్టోబర్ 17, ప్రభాతవార్త: కావలి రూరల్ మండలం అన్నగారి పాలెం సమీపాన వేంచేసి ఉన్న అమ్మలు గన్న అమ్మ శ్రీ ముందర పొట్టెమ్మ తల్లి, దేవతా సహిత శ్రీ గంగమ్మ తల్లి తిరునాళ్ల ఉత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రారంభం కావడం జరిగింది. ఇక్కడి అమ్మవార్లు ఎంతో మహిమ గల వారిని అనుకున్న కోరికలను తీర్చే కొంగుబంగారాలు అని నమ్మకం ఉన్నందున ఈ తిరుణాలకు జిల్లాలోని నలుమూలల నుండే కాకుండా ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు వచ్చి వారి కోరికలు తీర్చుకోవడం జరుగుతుంది.ఈ తిరునాళ్ల లో భక్తులు , ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పొంగళ్ళు పెట్టుకుని మొక్కులను తీర్చుకోవడం జరిగింది. అనంతరం అమ్మవారులను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేవట్టడం జరిగింది. అమ్మవారి కి పూల అలంకరణ ఒటురు గ్రామస్తులచే అత్యంత వైభవంగా చేపట్టడం జరిగింది.తిరునాళ్ల సందర్భంగా అమ్మవారి ఆలయాలను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అందర్నీ ఆకర్షించే విధంగా తీర్చి దిద్దడం జరిగింది. సాయంత్రం తుమ్ములపెంట పంచాయతీలోని అన్ని గ్రామాలలో ఉండే భజన బృందాలతో భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాత్రికి అన్నగారి పాలెం శ్రీ ముందర పొట్టెమ్మ తల్లి నాట్యమండలి వారిచే శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర పూర్తి నాటకాన్ని ప్రదర్శించడం జరిగింది. ఇక్కడ జరిగే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలు, భక్తులను ఎంతగానో ఆకట్టుకోవడం జరిగింది.

అంకభూపాలపురం వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

వలేటివారిపాలెం అక్టోబరు 17 ప్రభాతవార్త : మండలంలోని అంకభూపాలపురంలో వైసీపీకి గట్టిదెబ్బ తగిలింది.రెడ్డి సామాజికవర్గానికి చెందిన పలువురు సీని యర్ వైసీపీ కార్యకర్తలు శుక్రవారం టీడీపీలో చేరారు. సుమారు 13కుటుంబాలు లాయర్ శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టీడీపీలో చేరారు. వీరిని పసుపు కండువాలతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పార్టీలోకి ఆహ్వానిం చారు.అభివృద్ధిమాసి పార్టీలో చేరాం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు నియోజకవర్గ అభివృద్ధిసంక్షేమానికి చేస్తున్న అవిరళ కృషి దృష్ట్యా పార్టీలో చేరుతు న్నామని పలువురు ప్రకటిం చారు.వైసీపీకి చెందిన బొమ్మారెడ్డి తిరుపతి రెడ్డి,ప్రగడ వెంకటేశ్వర్లు,తాతిరెడ్డి కొండారెడ్డి,చింతలచెరువు నారాయణరెడ్డి,బొమ్మారెడ్డి వెంకట నారాయణ, బొమ్మారెడ్డి వెంకటరెడ్డి,చింతల చెరువు వినోద్,తాతిరెడ్డి వెంకటనరసయ్య, శ్యామల పెదలక్ష్మయ్య, శ్యామల చినలక్ష్మయ్య, అలవల నరసిం హారెడ్డి,నారాయణ, నలబోతుల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు. కొత్త-పాత నాయకులందరూ కలసి తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని,రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే వివరించినట్లు లాయర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మినరసింహం, పార్టీ నాయకులు ప్రగడ శ్రీనివాసులు, ప్రగడ మాలకొండయ్య, ప్రగడ మోహన్, పోకూరు సొసైటీ చైర్మన్ ఘట్టమనేని లక్ష్మినరసింహంతోపాటు పలువురు పాల్గొన్నారు.

ఇది మాడుగు కాదండోయ్ ! రోడ్డే

కలిగిరి, అక్టోబర్17, ప్రభాతవార్త; ఇది మాడుగుకాదండోయ్ రోడ్డే ! అంటున్నారు. అటుగా వెళ్లే జనం. చూసేందుకు మొదుగులాగా లోతుగా ఉన్నాఇది రెండు జిల్లాలను కలిపే ఆర్‌అండ్‌బిరోడ్డు. ఆర్‌అండ్‌బి అదికారులకు కానీ, పాలకులకుకానీ, నాయకులకుకానీ, పంచాయితీవారికి కానీ కనిపించని ఈ నీటి మొదుగులు మండల కేంద్రమైన కలిగిరిలో వాహనదారులను, పాదచారులనూ ఇబ్బందులకు గురి చేస్తు న్నాయి. కలిగిరిలోని కొండాపురం రోడ్డుదుస్తితి ఇది. ప్రతినిత్యం వందలాది వాహనాలు, వందలాది ద్విచక్ర వాహనాలు, పాదచారులు ఈ రోడ్డుపై ప్రతినిత్యం ప్రయాణిస్తుంటారు. ఈరహదారి పుణ్యక్షేత్రమైన మాల కొండ, ఓంగోలు జిల్లాలవైపు రెండు జిల్లాలను కలుపుతూ పోతుంది. దీనితో ప్రతినిత్యం అనేకవాహ నాలతో రద్దీగా మారుతుంది.అలాంటి రహదారి ఈ దుస్తితికి కారణం టిప్పర్లు. ప్రతినిత్యం టన్నులకొద్దీ ఇసుకను ఈ రహదారినే జిల్లా దాటిస్తుంటారు.అంతేగాక కలిగిరి వల్లేటివారిపాళెం రహదారి పనుల్లోకూడా టిప్పర్ల తోలకాలతో ఈ రోడ్డు ఇలా గుంటలు పడి ఉంది. అన్నీ తెలిసినా ఎవరూ ఈ గుంతలను పట్టించుకోరు. రాత్రి వేళల్లో వచ్చే వాహనాలకు ఈ గుంతలు ఎంత లోతు ఉన్నాయో తెలియక ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు. గతంలో ఇలాంటి గుంతలే ఈప్రాతంలోపడి తే పోలీసులు చొరవ తీసుకొని పూడ్పించారు తప్ప సంభందిత డిపార్ట్ మెంటువారు మాత్రం మనకేంటి సంభందమంటూ పట్టిమకున్న పాపానపోలేదు. మండలంలోని అనేక ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపులా కంపచెట్లు పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలూ కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా సంభందిత అదికారులు నిద్రనుండి లేచి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుతున్నారు.

సుప్రీం కోర్టు న్యాయ మూర్తిపై తిరగబడిన వారిపై చర్యలు తీసుకోవాలి

బుచ్చి అక్టోబర్ 17 ప్రభాతవార్త : సుప్రీం కోర్టు న్యాయమూర్తి బిఆర్ గవాయిపై బూటు విసిరిన రాకేష్ కిషోర్‌పై చర్యలు తీసుకోవాలని బుచ్చిరె డ్డిపాళెం ఎంఆర్‌పిఎస్ ఇన్‌చార్జి దర్శిగుంట శ్రీని వాసులు డిమాండ్ చేశారు , ఎంఆర్‌పిఎస్ నాయ కులు శుక్రవారం బుచ్చిలోనినిరసన తెలిపారు. తహసిల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపి వారు మాట్లాడుతు న్యాయ మూర్తిపై తిరుగు బాటు చేసిన వారిపై ఇప్పటి వరకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. .అతనిపై చర్యలు తీసుకో కపోవడం పట్ల ఎవ్వరి హస్తం ఉందో తెలియడం లేదని తక్షణం అతనిని అరెస్టు చేయాలని తహసిల్దారు వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. దళితుల పక్షణ ప్రభుత్వాలు నిలబడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకరవర్గం ఎంఆర్‌పిఎస్ నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

వర్షానికి రోచ్చు,రోచ్చుగా ప్రయాణానికి ఇబ్బందిగా రోడ్డు

రాపూరు,అక్టోబరు17ప్రభాతవార్త : మండలంలోని సిద్దవరం పంచాయితీ పరిధిలోని కోటూరుపాడు గ్రామానికి వెళ్లే రోడ్డు దెబ్బతినడంతో చిన్నపాటి వర్షానికే రోడ్డుపై మోకాలు లోతు గుంతలలో నీరు చేరిపోవడంతో ప్రజలు ఈ దారిపై ప్రయాణించే సమయంలో గుంతలు కనపడక ద్విచక్రవాహన దారులు కిందపడ పోతున్నారు. దీంతో పాటు కాలినడకన వెళ్లే ప్రయాణికులు సైతం ఈ దారిన వెల్లలేక నరకయాతన పడుతున్నారు. కూటమి ప్రభుత్వంలో రోడ్లు అద్దాలు లాగా వుంటున్నాయని ప్రగడల్చాలు పలికే నేతలు,అధికారుల ఒక్కసారి ఈ రోడ్డును పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రధానంగా రాపూరు నుండి కోటూరుపాడుకు వెళ్లే రోడ్డు హరిజనవాడ సమీపంలో రోడ్డు పక్కనే చెత్తా చెదారం చేరడంతో పాటు వర్షపు నీటితో అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కోటూరుపాడు రోడ్డుకు మరమత్తులు నిర్వహించాలని కోరుకుంటున్నారు.

నకిలీ మద్యం అరికట్టకపోవడం కూటమి ప్రభుత్వ వైఫల్యం

**నెల్లూరు రూరల్, అక్టోబర్ 17, ప్రభ

స్లాబ్ కూలి దుర్మరణం

నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 17, ప్రభాతవార్త : ఇంటి వరండా స్లాబ్ కూలి ప్రమాదవశాత్తు ఒక వ్యక్తి దుర్మరణం పాలైన ఘటన నెల్లూరు నగరంలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. స్థానిక రంగనాయకులపేట తిక్కన పార్కు సమీపంలో బొమ్మ దయాకర్(47) కుటుంబం నివసిస్తోంది. గత రెండు రోజులుగా నగరంలో కురుస్తున్న భారీ వర్షాలకు ఇంటి వరండా చేపట్టు గోడలు పూర్తిగా నానిపోయి ఉన్నాయి. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం తన ఇంట్లోకి దయాకర్ వెళుతున్న సమయంలో వరండా స్లాబ్ కూలిపోయి పైన పడటంతో తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న సంతపేట సిఐ వైవి సోమయ్య సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరుతెన్నులను పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేపట్టారు.

టపాసుల విక్రయదారులు నిబంధనలు పాటించాలి

దగదర్తి, అక్టోబర్ 17, ప్రభాతవార్త : దీపావళి టపాసులు విక్రయించే దుకాణదారులు నిబంధనలు తప్పక పాటించాలని ఎస్సై జంపని కుమార్ సూచించారు. శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. దగదర్తి మండల ప్రాంతంలో దీపావళి సందర్భంగా బాణసంచా విక్రయించే వారు సంవత్సరాల తరబడి ఉన్న పాత టపాసులు అమ్మి ప్రజల ప్రాణాలకు ఇబ్బంది కలిగేటట్టు చేసినా, అంతే కాకుండా అనుమతి లేకుండా ఎవరైనా బాణసంచా అమ్మినట్లు తెలిస్తే కఠిన చర్యలకు గురవుతారని తెలిపారు. బాణసంచా విక్రయించే వారు ప్రజలు సంచరించే దానికి దూరంగా దుకాణాలు పెట్టుకోవాలని, పక్కన నీరు డ్రమ్ములు, ఇసుక ఉండేటట్టు చూసుకోవాలని దగదర్తి మండల ప్రజలు దీపావళి పండుగ ఎంతో సంతోషంగా జరుపుకోవాలని ఎస్సై జంపని కుమార్ చెప్పారు.

బీఆర్ గవాయిపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలి

దగదర్తి, అక్టోబర్ 17, ప్రభాతవార్త : సుప్రీం కోర్టు ప్రధానన్యాయమూర్తి బీఆర్ గవాయిపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు దగదర్తి మండలం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం దగదర్తి మండల ఇన్‌చార్జి కావలి శ్రీనివాస్ మాదిగ, కోఇన్‌చార్జి నూనె జనార్ధన్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ రాష్ట్ర నాయకులు, కావలి నియోజకవర్గం ఇన్‌చార్జి గోవిపాతల వెంకటేశ్వర్లు మాదిగ హాజరై ఆయన మాట్లాడుతూ ఈనెల 6న బీఆర్ గవాయి పై చెప్పుతో దాడిచేసినటువంటి రాకేష్ కిషోర్‌ను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అంతే కాకుండా ఈ దాడిపై లోతైన విచారణ చేసి దాడికి సంబంధించిన వారందరిని శిక్షించాలని ఇలాంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ చర్య హేయమైన చర్య అని, ఇది గవాయిపై జరిగిన దాడి కాదని, న్యాయ వ్యవస్థపైన భారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా భావించాలని కాబట్టి యావత్ భారతదేశం దీనిని ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. అనంతరం తహసీల్దార్ కృష్ణకి అందజేశారు. ఈ కార్యక్రమంలో తలారి రవికుమార్, మంచు తిరుపతి, కప్పల నారాయణ, మాములూరి మస్తాన్, మాములూరి వీర నారాయణ, తక్కెర సీనయ్య, తక్కెర చంద్ర, పులేంద్ర శ్రీనివాసులు, కప్పల జాన్, మంద వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, బంకా రవి, వెంకటేశ్వర్లు, తదితరులు మండలంలోని గ్రామాల నుండి పాల్గొన్నారు.

ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ

నెల్లూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త-వైద్యం : ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ ఆపరేషన్ అండ్ మెయింటనెన్స్ పి.సురేంద్ర నాయుడు నెల్లూరు విద్యుత్ భవన్‌కు వచ్చిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ కే.రాఘవేంద్ర, నోడల్ ఆఫీసర్ శేషాద్రి బాలచంద్ర, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్ సోమశేఖర్ రెడ్డి, శ్రీధర్, పరందామయ్య, రమేష్ చౌదరి, భాను నాయక్, బెనర్జీ, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఏ.అశోక్ పాల్గొన్నారు.

వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం విద్యుత్ అదాలత్

నెల్లూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త-వైద్యం : విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రత్యేక విద్యుత్ అదాలత్‌లు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార న్యాయస్థానం కృషి చేస్తుందని చైర్ పర్సన్ వి.శ్రీనివాస ఆంజనేయ మూర్తి రిటైర్డ్ జిల్లా జడ్జి తెలిపారు. శుక్రవారం రోజున నెల్లూరు రామ్మూర్తి నగర్ సబ్ డివిజన్ నందు నెల్లూరు టౌన్‌కు సంబంధించి ప్రత్యేక అదాలత్ నిర్వహించమని తెలిపారు. వినియోగదారులు నలుగురు వచ్చి ఫిర్యాదులను లిఖిత పూర్వకంగా అందచేయడం జరిగిందని ఒక ఫిర్యాదును అక్కడే వెంటనే పరిష్కారం చేయడం జరిగిందని, మిగతా మూడు అతి త్వరలోనే పరిష్కారం చేస్తామని తెలియజేశారు. వినియోగదారులు సక్రమమైన తమ సమస్యలను, విద్యుత్ పంపిణీ వ్యవస్థలో సేవ లోపాలలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించిన సీజీఆర్ఎఫ్‌కు ఫిర్యాదు చేయవచ్చని, ఆన్‌లైన్‌లో గాని లేదా నేరుగా తిరుపతి కార్పొరేట్ ఆఫీస్‌కి వచ్చి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక సభ్యులు జి.మధు కుమార్, సాంకేతిక సభ్యులు ఏ.శ్రీనివాసబాబు, స్వతంత్ర సభ్యులు డబ్ల్యూ విజయలక్ష్మి, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్ సునీల్, అశోక్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, జూనియర్ ఇంజనీర్స్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

వరికుంటపాడు, అక్టోబర్ 17, ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు పరిష్కారం చూపాలని ఎంపీపీ గవదకట్ల వెంకట లక్ష్మమ్మ, జడ్పీటీసీ సభ్యులు రావెళ్ల నాగేంద్రలు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గవదకట్ల వెంకట లక్ష్మమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సమావేశానికి మండల అధికారులు నామమాత్రంగా హాజరై తమ శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, పనితీరును వివరించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ రావెళ్ల నాగేంద్ర మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంలో అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు దేవనబోయిన మధు, చంచల మధు, సొసైటీ అధ్యక్షులు గుర్రం గోపి, ఎంపీడీవో రమణారెడ్డి, రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ డైరక్టర్ ఆవుల అరుణ, ఏపీవో అజాం ఖాన్, ఎంఈఓ-2 రమణయ్య, ఇరిగేషన్ ఏఈ రమేష్, పంచాయతీ రాజ్ ఏఈ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఉత్పాదక వస్తువులపై దృష్టి సారించాలి

కోవూరు, అక్టోబరు 17 ప్రభాతవార్త : మహిళా ఎఫ్‌పీవోలు నూతన ఉత్పాదక వస్తువులపై దృష్టి సారించి వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని ఏపీఎం సుబ్బరాజు అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం మండల వ్యవసాయ అనుబంధ ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఇచ్చిన సూచనల మేరకు ఎఫ్‌పీవోలు సమాజంలో వస్తున్న నూతన సాంకేతిక పద్ధతులను ఆకళింపు చేసుకుని నూతన ఉత్పాదక వస్తువులపై దృష్టి పెట్టాలన్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని స్వయం ఉపాధి రంగాలపై దృష్టి పెట్టి ఆర్థికాభివృద్ధిని ఘననీయంగా పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎఫ్‌పీవో అధ్యక్షురాలు జి. శైలజ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు రాజశేఖర్, మురళి, శ్రీలత, రాము, తదితరులు ఉన్నారు.

ఉపాధి కూలీలకు ఈకేవైసీ తప్పనిసరి

కోవూరు, అక్టోబరు 17 ప్రభాతవార్త : ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ కోవూరు మండలంలో 7975 మంది ఈ పథకం కింద పనిచేసే వారు ఉండగా.. ఇప్పటివరకు 4932 మంది మాత్రమే ఈకేవైసీ చేయించుకున్నారని, మిగిలిన వారు కూడా వెంటనే చేయించుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కేవైసీ చేయించుకోకపోతే పనిచేసే కూలీలకు వేతనాలు రావని, అదేవిధంగా గృహ నిర్మాణ శాఖ కింద 90 రోజుల పని దినాలు కూడా లబ్ధిదారుల ఖాతాలో పడవన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలన్నారు.

సీజేఐపై దాడి హేయమైన చర్య

వింజమూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మండల ఇన్‌చార్జి గోవిపాతల ఆనందరావు మాదిగ ఆధ్వర్యంలో వింజమూరు టౌన్‌లోని బంగ్లా సెంటర్ నుండి స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై బూటు విసిరేసిన తోటి న్యాయవాదిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అత్యున్నత న్యాయస్థానంలో పని చేస్తున్న ఓ దళిత న్యాయమూర్తిపై ఇలాంటి ఘటన జరగడం హేయనియమైన చర్య అని వారు మండిపడ్డారు. గవాయిపై దాడి చేసిన రాకేష్ కిషోర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో మందకృష్ణ ఆదేశాలతో ఏ కార్యచరణ ఇచ్చిన సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. అనంతరం స్థానిక డిప్యూటీ తహసీల్దార్‌కి వినతిపత్రం అందజశారు. ఈ కార్యక్రమంలో ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మంద సుజాత మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లెల తిరుమలేష్ మాదిగ, ఎక్స్ ఎంపీటీసీ రొడ్డా కొండయ్య, అంకి పెద్దయ్య, మొలబంటి సుధాకర్ మాదిగ, గంగపట్ల నాగరాజు మాదిగ, చెంచల రాకేష్ మాదిగ, వర్ల తిరుమలేష్ మాదిగ, మొలబంటి మాల్యాద్రి, గంగపట్ల పెంచలరావు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

వింజమూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త : ప్రస్తుత సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రభుత్వాలు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. అందులో భాగంగా ఊటుకూరులోని హైస్కూల్ ప్రాంగణంలో కిషోర బాలికలకు బాల్య వివాహాలపై, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. బాల్య వివాహాలు చేసుకోవడం వలన కలిగే అనార్థాలు గురించి వివరించారు. యుక్త వయసులో వచ్చే అనారోగ్య సమస్యలు గురించి కిషోర బాలికలకు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ షకీలా వివరించారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలను అధిగమించుకోవడంలో సరైన ఆలోచన ధోరణి ఉండదని, తద్వారా సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలియజేశారు. యుక్త వయసులో పెళ్లి చేసుకోవడం వలన గర్భం దాల్చిన సమయంలో మరణాలు, వైఖల్యాలు సంభవిస్తాయని తెలిపారు. అమ్మాయిలకు విద్యా, ఆర్థిక వృద్ధి కుంటుబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మాల్యాద్రి, దేగ శ్రీనివాసులు, ధనలక్ష్మీ, మాజీ ఎంపీటీసీ సభ్యులు కొండయ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు విజయలక్ష్మీ, సుభరత్తమ్మ, రాధా, సుజాత, చెన్నమ్మ, ఆశా కార్యకర్తల అమ్ములు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భేటి బచావో బేటి పడావోతో సత్ఫలితాలు

జలదంకి, అక్టోబర్17, ప్రభాతవార్త: దేశంలోని బాలికల కోసం ప్రధాని నరేంద్రమోది తీసుకొచ్చిన బేటి బచావో బేటి పడావో సత్ఫలితాలను ఇస్తుందని జలదంకి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానో పాధ్యా యురాలు వింద్యావతి తెలిపారు .శుక్రవారం స్థానిక పాఠశాల ఆవరణలో దీనిపై ప్రత్యేక కార్యక్రమం అంగన్‌వాడీలతో కలసి నిర్వహించారు. ఈసందర్భంగ విద్యార్థినులకు బేటి బచావో బేటి పడావోపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం బాలికలతో మానవహారం నిర్వహించి బాలికావిద్యను ప్రోత్సహించాలి,బాలికలను చిన్నమాపుమాడకూడదు వంటి నినాదాలతో ఆప్రాంతాన్ని హోరెత్తించారు. అనంతరం ఆమె మాట్లాడుతు కేంద్రం తీసుకొచ్చిన ఈకార్యక్రమం వల్ల ఎంతోమంది బాలికలు బడిబాటపట్టారన్నారు. దేశ చరిత్రలో మహిళలకు ప్రత్యేక గౌరవం వుందన్నారు. కాలంతోపాటు మహిళలు అన్నిరంగాలలో ముందుకువెళ్ళాలని అందుకు చదువువక్కటే దోహదపడుతుందన్నారు. బాలిక విద్యపై కేంద్రప్రభుత్వం ప్రత్యేక చొరవచూపడం అభినందనీయమన్నారు. అంగన్‌వాడి సూపర్‌వైజర్ సుహాసిని మాట్లాడుతు ఈపదకం యొక్క ప్రాదమిక లక్ష్యమైన యువతులను రక్షించడం,ఆదుకోవడం మరియు విద్యను అందించడం గురించి అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు.అంతేకాకుండ వరక ట్నం,బాల్యవివాహాలు,ఆడశిశుహత్య,మహిళలపై సామాజిక నేరాలను తగ్గించడం లక్ష్యమని అన్నా రు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయురాలు జ్యోతి మాధురి, అంగన్‌వాడి వర్కర్లు పద్మ,ప్రమీల,సరితతోపాటు బాలికలు పాల్గొన్నారు.

గ్రామ సింహాల బారినుండి కాపాడండి

కలిగిరి, అక్టోబర్17, ప్రభాతవార్త ; గ్రామ సింహాలబారినుండి కాపాడండి మహాప్రభో అంటున్నారు మండల ప్రజలు. కలిగిరి మండలం లోఅన్ని పంచాయితీలలో శునకము బెదద అధికంగా ఉంది. ఎప్పుడు ఎవరిమీద పడుతాయో, ఎప్పుడు ఎవరిని కరుస్తాయోనని ప్రజలు భయపడు తున్నారు. మండలంలోని ప్రతి పంచాయితీలోనూ కుక్కలు అధికంగా ఉండి వీదుల్లో గ్రూపులుగా తిరుగుతున్నాయి.దీనితో కుక్కల కనపడితే చాలు ప్రజలు బయపడి పోతు న్నారు. దీనికి తోడు వానలాకాలం కావడంతో శునకము ర్యాబిస్ వచ్చే ప్రమాదం ఉంది. దీనితో కుక్కలను చూస్తే ప్రజలు దడుసుకుంటున్నారు. గతంలో అనేకసార్లు కుక్కలు మనుషులపై దాడి చేసి గాయపరచిన సందర్భాలు అనేకమున్నాయి.అతేగాక ఆసుపత్రుల్లోసైతం శునకముకాటు కేసులు అంతకంతకూ పెరుగు తున్నాయి. వానలు మొదలైన తరుణంలో అధికారులు కలుగ జేసుకొని శునకములను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రసవ నొప్పులతో బాధపడుతున్న మహిళలకు టోల్ ప్లాజా సిబ్బంది సహాయం

కావలి, అక్టోబర్ 17, ప్రభాతవార్త: బస్సులో ప్రసవ నొప్పితో బాధపడుతున్న మహిళకు టోల్ ప్లాజా సిబ్బంది వెంటనే స్పందించి ఆమెను హైవే అంబులెన్స్ ద్వారా వైద్యశాలకు తరలించడం జరిగింది. కావలి పట్టణానికి చెందిన 23 సంవత్సరాల నాగలక్ష్మి అనే నిండు గర్భిణి కావలి నుండి నెల్లూరుకు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తుండగా కావలి సమీపంలో ని ముసునూరు టోల్ ప్లాజా వద్దకు చేరుకున్న తర్వాత ఆమెకు ప్రసవ నొప్పులు మొదలు కావడంతో ఏమి చెయ్యాలో అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నందున అక్కడ విధులు నిర్వహిస్తున్న టోల్ ప్లాజా సిబ్బంది వెంటనే స్పందించి హైవే అంబులెన్స్ ద్వారా ఆమెను కావలి ఏరియా వైద్యశాలకు తరలించడం జరిగింది.ఆ మహిళ వైద్యశాలలో సురక్షితంగా ఆడ శిశువుకు జన్మనిచ్చింది. సకాలంలో స్పందించిన టోల్ సిబ్బందికి మరియు హైవే అంబులెన్స్ సిబ్బందికి ఆ మహిళ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

భూ సార పరీక్షల గురించి అవగాహన

సీతారామపురం అక్టోబర్ 17 ప్రభాతవార్త : పొలాలలో రైతులు తెలుసుకోవాల్సిన భూ సార పరీక్షల యొక్క ఉపయోగాల గురించి సీతారామపురంలోని ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులకు నెల్లూరు భూసార పరీక్షల ఏడిఏ కన్నయ్య అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మట్టి నమూనాల స్వీకరణ యొక్క ఉపయోగాలు తెలుసుకొని వారి కుటుంబంలోని పెద్దలకు గ్రామంలోని రైతులకు వివరించాలని అన్నారు.భూసార పరీక్షలు ఏలా చేయ్యాలో విద్యార్థులకు తెలియజేశారు.భూసా పరీక్షలు మట్టి నమూనా సేకరణ వలన ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పి.చెన్నారెడ్డి,జిల్లా వనరులు కేంద్రం టెక్నికల్ ఏఒ రాంమోహన్ తదితరులు పాల్గోన్నారు.

హోమియోపతి వైద్యసేవలును సద్వినియోగం : డా॥రత్నావళి

వలేటివారిపాలెం అక్టోబరు 17 ప్రభాతవార్త : హోమియోపతి వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు హోమియోపతి వైద్యశాల వైద్యాధికారిణి డా॥ పి.రత్నావళి ప్రజలకు సూచించారు.శారీరక మానసికవ్యాధులతోపాటు దీర్ఘకాలికవ్యాధులైన షుగర్,బీపీ, కాళ్లుకీళ్ల నొప్పులు గ్యాస్ట్రో ,గుండె, ఊపిరితి త్తులుకు సంబందించిన వ్యాధుల తోపాటు మొలలు, చర్మవ్యాధులు,మహిళల ఆరోగ్యానికి సంబందించిన రకరకాల వ్యాధుల నివారణకు హోమియోపతి మందులు బాగా పనిచేస్తాయని ఆమె వివరించారు.ఇందుకు సంబందించిన మందులు తమ డిస్పెన్సరీలో అందుబాటులో ఉన్నాయని డా॥రత్నావళి వివరించారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం ఆమె తన విధి నిర్వహణలో బాగంగా ప్రభాతవార్తతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోత,కుట్టు లేకుండా,ఎటువంటి దుష్పలితాలు ప్రభావం లేకుండా హోమియోపతి వైద్యంలో వ్యాధులు నివారణకు వీలుందన్నారు. అదేవిధంగా స్త్రీలకు సంతానప్రాప్తికి సైతం మందులు అందుబాటులో ఉన్నాయని వివరించారు. రోగిశారీరక మానసికపటుత్వంతోపాటు వ్యాధి నిరోధక శక్తిని సైతం దృష్టిలో పెట్టుకొని చికిత్స చేస్తే సత్ఫలితాలు ఉంటాయన్నారు.వ్యాది నిర్దారణలో వైద్య నిపుణులు సలహాలు సూచనలు పాటించాలన్నారు.సంపూర్ణ ఆరోగ్యానికి ఆహారనియమాలు,వ్యాయామం,యోగా ప్రాణాయమంలను పాటించాలన్నారు.అదేవిధంగా శారీరకతత్వాన్ని అనుసరించి జీవనశైలిలో మార్పులు చేర్పులు చేపట్టాలని డా॥రత్నావళి వివరించారు.

వేలం నిర్వహిస్తున్న అధికారులు

వింజమూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త : వింజమూరులోని ఎర్రబల్లిపాలెం చెరువు పాతూరు చెరువులో ఉన్న కర్ర తుమ్మ చెట్లను కొట్టుకునేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు డీఈ రమణారావు ఆధ్వర్యంలో శుక్రవారం వేలం పాట నిర్వహించారు. ముందుగా పాతూరు చెరువుకు నిర్వహించగా 12 మంది డిపాజిట్ చేశారు. అందులో జి.కోటేశ్వరరావు 1,04,000కి పాట దక్కించుకున్నాడు. మధ్యాహ్నాం ఎర్రబల్లిపాలెం చెరువుకు వేలం పాట నిర్వహించగా జి.మణికంఠ లక్ష 76 వేల రూపాయలకు వేలంలో దక్కించుకున్నారు. వీరు గరిష్టంగా ఏడు నెలల కాల వ్యవధిలో కర్ర తుమ్మచెట్లు, చిల్లకర్ర కొట్టుకునేందుకు అనుమతి పొందారు. పాట పాడిన వారు అదే రోజు పాడుకున్న పాటలో 50 శాతం చెల్లించాలి మిగతా సొమ్మును వారం రోజుల వ్యవధిలో చెల్లించాలని అధికారులు వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో మహేంద్ర, శ్రీనివాసులు, కార్యాలయపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు వితరణ చేసిన సంయుక్త సేవా సంస్థ

కావాలి, అక్టోబర్ 17, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 కార్యక్రమంలో భాగంగా కావలి శాసన సభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సూచనల మేరకు శుక్రవారం కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సభ్యుల సహకారంతో 23 బంగారు కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, బియ్యం, కూరగా యలు వితరణ చేయడంతో పాటు పిల్లల పేర్లు మీద ప్రతి నెలా పోస్టాఫీసు నందు 1000 రూ నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బంగారు కుటుంబాలకు బి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రఫి అహమ్మద్ అల్పాహార భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్,డాక్టర్ బెజవాడ రవి కుమార్, డాక్టర్ బి సతీష్, ప్రముఖ వ్యాపారవేత్తలు వేలూరు జయచంద్ర నాయుడు, మోడరన్ టెక్స్ టైల్ అధినేత నరసింహారావు,కావలి నియోజకవర్గం పి4 కో ఆర్డినేటర్ ,యంగ్ ప్రొఫిషినల్ గుండెమడుగుల. సత్యానందం,విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు సి శారద, విశ్రాంత బి సి హాస్టల్ వెల్ఫేర్ షేక్ ఖాధర్ బాషా, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎం అజిత్ బాబు, మీకోసం మేము సేవా సంస్థ అధ్యక్షుడు రాయపాటి దిలీప్,బి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు షేక్ రఫి అహమ్మద్, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర తదితరులు పాల్గొని అభినందనలు తెలియజేసి తమ యొక్క సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహాయాన్ని అందజేసిన అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ ఉన్నామని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర తెలిపారు. అనంతరం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్, డాక్టర్ బి సతీష్, వేలూరు జయచంద్ర నాయుడు, నరసింహారావు,సి శారద, జి సత్యానందం లను సంస్థ ద్వారా ఘనంగా సత్కరించడం జరిగింది.

ఆర్టీసీ ఉద్యోగులపై దాడులు చేస్తే తీవ్ర పరిణామాలు

కావలి, అక్టోబర్ 17, ప్రభాతవార్త: ఆర్టీసీ ఉద్యోగులపై దాడులు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ ధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసులు హెచ్చరించడం జరిగింది. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులతో కలిసి దేవరకొండ శ్రీనివాసులు శుక్రవారం కావలి ఆర్టీసీ డిపో మేనేజర్ డి. ఆదినారాయణని కలిసి ఇటీవల ఆర్టిసి సిబ్బందిపై దాడి జరిగిన సంఘటన గురించి చర్చించడం జరిగింది.అనంతరం డిపో మేనేజర్ ని దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా దేవరకొండ మాట్లాడారు ఇటీవల ఆర్టీసీ డిపో ఆవరణలో విధులు నిర్వర్తిస్తున్న ఆర్టీసీ సిబ్బందిపై కొంతమంది ఆర్టీసీ సిబ్బంది దాడి చేయడం తీవ్రంగా ఖండించడం ఖండించడం జరిగిందని తెలియజేశారు. దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఆర్టీసీ సిబ్బందిపై దాడులకు పాల్పడుతున్నావారికి సరైన బుద్ధి చెప్పాల్సి వస్తుందని తెలియజేశారు.ఆర్టీసీ సిబ్బందిపై దాడులు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఈ విషయాన్ని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి దృష్టికి తీసుకువెళ్ళడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనపై అవగాహన పెంచుకోవాలి

కావలి, అక్టోబర్ 17, ప్రభాతవార్త: దేశంలో పెరుగుతున్న పేదరిక నిర్మూలపై అవగాహన పెంచుకొని ఆర్థికంగా సామాజికంగా సాంఘికంగా నిర

ప్రతిభ చూపించి ...బహుమతులు సాధించిన విద్యార్థులు

బుచ్చి అక్టోబర్ 17 ప్రభాతవార్త జాతీయస్థాయిలో నిర్వహించిన పద్యాల పోటీలలో తొలి 20 స్థానాలలో బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు నిలవడం అభినందనీయమని ఎంఇఒ దిలీప్‌కుమార్ ప్రశంసించారు. బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని పెద్దూరు బెజవాడబుజ్జమ్మ జిల్లా పరిషత్‌బాలికల ఉన్నత పాఠశాలలో లవ్‌పీపుల్ ఫౌండేషన్ నిర్వహించిన వేమన పద్యాల జాతీయ పోటీలలో 13,16 స్థానాలు పొందిన పి.పావని ,ఎం.లక్ష్మీ ప్రసన్నలను అభినించారు. గురువారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతు వేమన పద్యాలలో విలువలు, జీవన నైపుణ్యాలు, లోకప పోకడ ఉంటాయన్నారు. సామాన్యులకు అర్థమయ్యే రీతిలో సాహిత్యాన్ని పరిచయం చేసిన వేమనలోకం వీడి ఆరు శతాబ్దాలైన అందరి హృదయాలలో చిరస్థాయిగా ఉన్నారని అన్నారు. తెలుగు సాహిత్యాన్ని అందరికి అందిస్తు మదురిమలను పంచుతు విశేష కృషి సల్పుతున్న గండి కోట సుధీర్‌కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎం.సుజాత, తెలుగు ఉపాధ్యాయులు రమణమ్మ, రాధిక విద్యార్థులు పాల్గొన్నారు.

సర్వేపల్లిలో టీడీపీలోకి చేరికలు

నెల్లూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త-వైద్యం వెంకటాచలం మండలం సర్వేపల్లికి చెందిన 23 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోచేరారు.నెల్లూరు వేదాయపాలెం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారికి ఆత్మీయ ఆహ్వానం పలికిన శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి. పాత, కొత్త నాయకులు అందరూ కలిసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సోమిరెడ్డి పిలుపు. టీడీపీలో చేరిన వారిలో నీటి సంఘం మాజీ అధ్యక్షులు యల్లసిరి శ్రీనివాసులురెడ్డి, పొనకా రఘురామిరెడ్డి, యల్లసిరి విజయభాస్కర్‌రెడ్డి, యల్లసిరి జగదీష్‌రెడ్డి, తురకా సుబ్బారావు, బొచ్చు ప్రసాద్, బొచ్చురమణి, ఈగా వెంకటేశ్వర్లు, డేగా కొండయ్య, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మహిళా నేతల మధ్య పొంగూరు రమాదేవి పుట్టిన రోజు వేడుకలు

నెల్లూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త-వైద్యం మంత్రి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి జన్మదిన వేడుకలు నెల్లూరు నగర వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. టీడీపీ మహిళా కార్యకర్తలు ముఖ్య నేతలు ఆమె జన్మదినం సందర్భంగా ఆలయాలలో పూజా కార్యక్రమాలునిర్వహించారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో భారీ కేక్ కట్ చేశారు .అనంతరం రమాదేవికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. గత ఎన్నికల్లో పొంగూరు నారాయణ గెలుపులో రమాదేవి కీలకంగా పని చేశారని మహిళా నేతలు తెలిపారు. ఆమె సహకారంతోనే మంత్రి పొంగూరు నారాయణ రాజకీయాల్లో రాణిస్తున్నారని వెల్లడించారు. పేదలంటే అభిమానం, కార్యకర్తలు అంటే అమితమైన గౌరవం కలిగిన రమాదేవి ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని మహిళానేతలు ఆకాంక్షించారు. వీధి వ్యాపారులకు తోపుడు బండ్లు ఇచ్చే ఆలోచన కూడా రమాదేవిదేనని వారువెల్లడించారు. శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో టెంకాయలను కొట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

సీపీఆర్‌పై పీఎంపీలు అవగాహన కలిగి ఉండాలి

- డాక్టర్ స్కంద గోపాలకృష్ణ, నారాయణ హాస్పిటల్ ఎమర్జెన్సీ విభాగాధిపతి

నెల్లూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త-వైద్యం కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) సభ్యులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించిన నారాయణ వైద్యులు. నారాయణ మెడికల్ కాలేజీ, హాస్పిటల్‌లో పీఎంపీ సభ్యులకు సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ ఎమర్జెన్సీ విభాగాధిపతి డాక్టర్ స్కంద గోపాలకృష్ణ మాట్లాడుతూ అక్టోబర్ 13వ తేదీ నుండి 17వ తేదీ వరకు ప్రపంచ సీపీఆర్ అవగాహన వారంగా కార్యక్రమాలను జరుపుకుంటారని, ఇందులో భాగంగా గత నాలుగు రోజులుగా అనేక వర్గాల వారికి సీపీఆర్‌పై అవగాహన కల్పించడం జరిగిందని, ముఖ్యంగా నగర శివార్లలో, గ్రామీణ ప్రాంతాలలో అత్యవసర పరిస్థితుల్లో మొదటగా ప్రజలకు అందుబాటులో ఉండేది పీఎంపీ వైద్యులేనని, ఈ రోజు వారికి సీపీఆర్ ఎలా చేయాలి, అత్యవసర సమయంలో ఎటువంటి ప్రథమ చికిత్సలు అందించి ప్రాణాలు కాపాడాలి అనే అంశంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా పీఎంపీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ సీపీఆర్ విధానంతో ఒక వ్యక్తి అకస్మాత్తుగా అపస్మారక స్థితిలోకి వెళ్తే వారికి ఎలా చెస్ట్ కంప్రెషన్స్ ఇవ్వాలి,ఇ అంబులెన్స్ సర్వీసెస్‌ను ఎలా యాక్టివేట్ వేయాలి తద్వారా ప్రాణాపాయ పరిస్థితి నుంచి ఎలా రక్షించాలి అనే అంశాల గురించి డెమో చేసి చక్కటి అవగాహన కల్పించారని, అత్యవసర సమయంలో అందించాల్సిన వైద్య సహాయం గురించి చక్కగా వివరించారని, ఈ కార్యక్రమంలో సుమారు 50కి మందికి పైగా పీఎంపీ అసోసియేషన్ సభ్యులు పాల్గొనడం జరిగిందని, సభ్యులకు ఎంతో వైద్య విజ్ఞానాన్ని అందించే ఇటువంటి కార్యక్రమం నిర్వహించినందుకు డాక్టర్ గోపాలకృష్ణకి, నారాయణ హాస్పిటల్ ఏజీఎంఏసీ శేఖర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ హాస్పిటల్ ఏజీఎంఏసీ శేఖర్‌రెడ్డి, పీఎంపీ జిల్లా నాయకులు గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాద్, ఉప్పలపాటి రామదాసు, నంద్యాల మాలిని, సభ్యులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒగా పదోన్నతి పొందిన సంగం తహసిల్దారును సన్మానించిన టిడిపి నేతలు

సంగం అక్టోబర్ 17 ప్రభాతవార్త ఆర్‌డిఒగా పదోన్నతి పొందిన సంగం తహసిల్దారు సోమ్లా నాయక్‌ను సంగం మండలం తెలుగుదేశం నాయకులు పడమటిపాళెం నీటి సంఘం అధ్యక్షులు గంగపట్నం చంద్రశేఖరయ్య, కర్నాటి రవీంద్రరెడ్డి శాలువాల కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తహసిల్దారుగా ఉన్న సోమ్లానాయక్ ఆర్‌డిఒగా పదోన్నతి పొందడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఆయన ఎక్కడ ఉన్న ఆ పదవికి పూర్తి స్థాయిలో న్యాయం చేస్తారని ప్రశంసించారు.

అకాల వర్షంతో ఇబ్బందుల్లో ప్రజలు

కోవూరు, అక్టోబరు 17 ప్రభాతవార్త : కోవూరు మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రైతులకు ఈ అకాల వర్షం మేలు కలిగించినా గ్రామీణ ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలు, రహదారులు ఈ వర్షపు నీటితో నిండిపోయి ప్రజలకు పాదాచారులకు ఇబ్బందులు కలుగజేస్తుంది. గత మూడు రోజులుగా కురుస్తున్న ఈ వర్షాలకు కూలీలకు సరైన పనులు లేక ఇబ్బందులు పడుతున్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం వర్షపునీటితో పూర్తిగా నిండిపోయి పాఠశాలకు వచ్చే విద్యార్థులకు, వసతి గృహంలోకి వెళ్లే విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి క్రీడా ప్రాంగణాన్ని ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద మట్టితోలి లెవల్ చేసేలా దృష్టి పెట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

జాయింట్ కలెక్టర్‌ని కలిసిన శేషం సుదర్శన్

నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 17, ప్రభాతవార్త నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు ఐఏఎస్‌ని వారి చాంబర్‌లో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శేషం సుదర్శన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్‌కి పలు అంశాల మీద అర్జీలు అందజేశారు. వాటి పట్ల సానుకూలంగా స్పందించిన జేసి త్వరలోనే విచారణ జరిపించి న్యాయం చేస్తామన్నారని శేషం సుదర్శన్ పేర్కొన్నారు.

జాయింట్ కలెక్టర్‌ని కలిసిన నెల్లూరు నుడా అధికారులు

నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 17, ప్రభాతవార్త నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీవైస్ చైర్మన్‌గా నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు నియమితమైన సందర్భంగా నెల్లూరు అర్బన్ డెవ లప్మెంట్ అథారిటీ సెక్రటరీ అల్లంపాటి పెంచలరెడ్డి, ఏఈ ఈశ్వరరాజు, తహశీల్దార్‌లు డానియల్ పీటర్‌రావు, ముత్యం నరసింహులు కలిశారు.

రోడ్డు విస్తరణలో అక్రమణ నిర్మాణాలు తొలగింపు

నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 17,ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక విభాగం ఆధ్వర్యంలో స్థానిక పొదలకూరు రోడ్డు ప్రాంతంలో రోడ్డను ఆక్రమించి నిర్మించిన ఇండ్లు, దుకాణాలను శుక్రవారం తొలగించారు. అదేవిధంగా స్థానిక రంగనాయకుల పేట పినాకిని పార్క్ వెళ్ళే మార్గంలో రోడ్డు విస్తరణ లో భాగంగా నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బంది తొలగించారు. అనుమతులు లేని నిర్మాణాలను, డ్రైను కాలువలను, రోడ్లను ఆక్రమిస్తూ ఏర్పాటుచేసిన ఇండ్లు, దుకాణాలను తప్పని సరిగా తొలగించి వేస్తామని కమిషనర్ హెచ్చరించారు.

జయభారత్ ఆసుపత్రికు వెళ్లే రోడ్డు పరిశీలించిన కమిషనర్

నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 17,ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారి శుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక జయభారత్ ఆసుపత్రి ప్రాంతంలో శుక్రవారం పర్యటించారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో వరద నీరు డ్రైన్ కాలువల ద్వారా సాఫీగా ప్రవహించేలా పూడికతీత పనులను చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. డివిజన్ పరిధిలోని అన్ని డ్రైను కాలువలలో పూడికతీత పనులను క్రమం తప్పకుండా చేపట్టి నిర్దేశించిన సమయంలోపు సిల్ట్ వ్యర్థాలను రోడ్లపై నుంచి తొలగించాలని శానిటేషన్ సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

లాంచనంగా అందరి ఇల్లు - అందరి కోసం ప్రారంభం

బుచ్చి అక్టోబర్ 17 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం లోని సరస్వతీ నగర్‌లో శ్రీ తిరివీధి లక్ష్మీకాంతమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అందరి ఇల్లు- అందరి కోసం భవనాన్ని ట్రస్టు అధినేత, అందరిఇట్లు - అందరి కోసం నిత్యాన్న ట్రస్టు పౌండర్ చైర్మన్ తిరివీధి రాధాకృష్ణయ్య ప్రారంభించారు.అర్చకులు సుధాకర్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో దాతలు ఆర్యవైశ్య ప్రముఖులు ఎం.వి శేషయ్య, చేవూరు వినోద్‌కుమార్, చేవూరు చలమయ్య, బాలు సుబ్బారావు, గుబ్బాలక్ష్మీనారాయణ, సముద్రాల రమేష్‌బాబు, గొల్ల వెంకట సుమన్‌బాబు, దర్శి వీర వెంకట సత్య నారాయణ, కనిశెట్టి మహేశ్వరరావు, తెల్లనాకుల ఆదినారాయణ, జక్కావెంకటేశ్వర్లు, ముత్యాలశ్యామ్ సుందర్, అండగుండసుబ్బారావు,పలువురు ఆర్యవైశ్యులు, గ్రామస్తులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా తిరి వీధి రాధాకృష్ణయ్య మాట్లాడుతు కొంతమందిదాతలు దూరప్రాంతంలో ఉన్నందు వల్ల రాలేకపోయా రని,కార్యక్రమానికి హాజరైన వారికి, హాజరు కాని వారికి ప్రత్యేకంగా ధన్యవాలు తెలిపారు. నిస్వార్థం చేస్తు న్న ఈ కార్యక్రమానికి చేయూత నందిస్తున్న మనస్సున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. నవంబర్ లో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చేతుల మీదుగా అందరి ఇల్లు- అందరి కోసం ప్రారంభిస్తామని రాధకృష్ణయ్య తెలిపారు.

ప్రధాన న్యాయమూర్తిపై దాడి అంటే రాజ్యాంగంపైనే దాడి



సైదాపురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆ ర్ గవాయ్‌పై జరిగిన దాడి భారత రాజ్యాంగంపైనే దాడి చేసినట్లు అవు తుందని దళిత నాయకులు తెలిపారు. బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడిని ఖండి స్తూ మండల కేంద్రమైన సైదాపురంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దళిత నాయకులు, కార్యకర్తలు శుక్ర వారం ఆందోళన చేపట్టి తహసీల్దార్ కార్యాలయం, పోలీసు స్టేషన్ ఎదుట నిరసన తెలిపి ఎమ్మార్వో ఎం.సుభద్రకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవ భారత సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడిపై నిందితులను కఠినంగా శిక్షించి లోతుగా విచారణ జరిపిం చాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో దళితులపై ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా కఠిన చర్యలు ప్రభుత్వాలు తీసుకోవాలని తెలిపారు. బీఆర్ గవాయ్ దళితుడు కావడంతోనే చెప్పుతో దాడికి య త్నించారని, ఈ దాడినిభారత రాజ్యాంగంపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామని వారు అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో కూడా దళితులపై దాడులు ఎక్కువయ్యాయని అన్నారు. సైదాపురం పోలీసు స్టేషన్‌లో దళితులపై అక్రమ కేసులు పెడుతూ ఇబ్బందులు పెడుతున్నారని వారు ఆరోపించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్య క్షులు గంగాధర్ మాదిగ, ఉపాధ్యక్షులు నరసింహ మాదిగ, అధికార ప్రతినిధి పొట్టేళ్ల భగవాన్, ఎంఎస్పీ అధ్యక్షులు కొండిపాక వెంకటేశ్వర్లు, ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు పెంచలయ్య మాదిగ, శివకుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు పాలక మండలి సభ్యురాలు మంగమ్మ

విడవలూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త : మండలంలోని రామతీర్థం గ్రామంలో వెలసియున్న శ్రీ కామాక్షి దేవి సమేత రామలింగేశ్వర స్వామి నూతన పాలకమండలి సభ్యురాలుగా నియమితులైన సందర్భంగా కడియాల మంగమ్మ, రాము దంపతులు తిరుపతి తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే ఆలోచ నల మేరకు రామచంద్రాపురం పంచాయతీలో అప్పటినుండే ఇప్పటివరకు పాలకమండలి సభ్యులుగా ఏర్పాటు చేసిన దాఖలాలు లేవని ఆమె తెలియజేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన దేవస్థానానికి పాలక మండలి సభ్య లుగా అవకాశం ఇచ్చినందుకు తన వంతు దేవస్థానము అభివృద్ధి కోసం, బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కమిటీ సభ్యులతో కలిసి పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వరిణి నీటి సంఘం అధ్యక్షులు ఆవుల రవిచంద్ర, టిడిపి నాయకులు ఆవుల వాసు, మండల ఉపాధ్యక్షులు ఆవుల రవిచంద్ర, కుమారి ప్రభాకర్, చిన్న బాబు, ఆముదాల వెంకటేశ్వర్లు, కోడి వెంకటేశ్వర్లు, శ్రీహరికోట తిరుపతి, వావిళ్ళ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

మొట్టమొదటిగా రామతీర్థం నుండి ఎన్నికల ప్రచారం : ఎమ్మెల్యే

- ఆలయ పాలక మండలి అవకాశం దక్కడం పూర్వజన్మ సుకృతం

-ఎంపి వేమిరెడ్డి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా - వెల్లడించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి



విడవలూరు, అక్టోబర్ 17 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన రామతీర్థం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయనికి పాలకమండలి సభ్యులుగా అవకాశంరావడం పూర్వజన్మ సుకృతంని కోవూరు శాసనసభ్యురాలు వేమి రెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. విడవలూరు మండలం రామతీర్థం గ్రామంలో ప్రమాణ స్వీకారం సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ పాలక వర్గ మండలి సభ్యులు ఘన స్వాగతంతో పుష్ప గుచ్ఛాలు మరియు శాలువాలతో ఘనంగా సత్కరించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. వేద పండితులు పూర్ణకుంభంతో అపూర్వ స్వాగతం పలికి స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసి ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ పాలక మండలి విధులకు సంబంధించి ఆమె వివరిస్తూ తిరుమల తిరుపతి దేవస్థాన పాలక మండలి సభ్యురాలిగా తన అనుభవాలను కొత్తగా బాధ్యతలు స్వీకరించిన రామతీర్థం ఆలయ పాలకవర్గానికి తెలిపారు. ఆలయ పవిత్రత కాపాడే విషయంలో దేవస్థాన కమిటి ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. కమిటీ సభ్యులు నిస్వార్థంగా సేవా భావంతో ఆలయ అభివృద్ధికి పాటు పడాలని ఆదేశించారు. స్వామి వారి ఆస్థుల రక్షణకు ఆలయ కమిటి కృషి చేయాలని కోరారు. తన రాజకీయ ప్రస్థానం రామతీర్థం రామలింగేశ్వర స్వామి ఆశీస్సులతోనే మొదలైందన్నారు. తన తొలి ఎన్నికల ప్రచారం రామతీర్థం నుంచే ప్రారంభమైన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. స్వామి అమ్మవార్ల అనుగ్రహంతో ఆలయ పాలక మండలి సభ్యులుగా అవకాశం దక్కడం పూర్వజన్మ సుకృతమన్నారు. అర్చకులు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ వివాదాలకు తావివ్వకుండా నిస్వార్థంగా పని చేయాలన్నారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె గ్రామస్థులను కోరారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి శ్రీ రామలింగేశ్వర స్వామి అంటే ఎంతో భక్తి అని రాజకీయాలలోకి రాకముందు నుంచే ఈ ఆలయ అభివృద్ధిలో విపిఆర్ భాగస్వామ్యం వుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎంపి సహాయ సహకారాలతో టెంపుల్ టూరిజం కార్యక్రమంలో భాగంగా రామతీర్థం ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం అతిరాల సురేష్ కృష్ణ చైర్మెన్ గా 11 మంది సభ్యులతో నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకముందు ఎమ్మెల్యేకు గజమాలతో అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ విజయలక్ష్మి, విడవలూరు మండల టిడిపి అధ్యక్షులు ఏటూరు శ్రీహరి రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, ఆడపల శ్రీధర్ రెడ్డి, ఆవుల వాసు, పాశం శ్రీహరి రెడ్డి, చెమకుల శ్రీనివాసులు, చెమకుల చైతన్య, పూండ్ల అచ్యుత్ రెడ్డి, సత్యం రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

వైకాపా నేత మున్వర్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి

నెల్లూరు,అక్టోబరు17 ప్రభాతవార్త-విద్య ఇటీవల గాయపడి చికిత్స అనంతరం కోలుకుంటున్న 42వ డివిజన్ వైకాపానేత మున్వర్‌ను ,ఆయన అల్లుడును శుక్రవారం వైకాపా నెల్లూరు నగర ఇన్‌చార్జ్ , ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వారి నివాసంలో కలుపుకుని పరామర్శించారు.ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసు కున్నారు. అన్నీ వేళలా పార్టీ వారికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వైకాపా నెల్లూరు నాయకులు, 42వ డివిజన్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లండన్‌లో పద్మశ్రీ డాక్టర్ గరికపాటికి ఘనసత్కారం

నెల్లూరు,అక్టోబరు17 ప్రభాతవార్త-విద్య బ్రిటీష్ ఇండియన్ తెలుగు సంస్కృతి సంఘ కమిటీ వ్యవస్థాపకులు మంగళగిరి సురేష్, భరత్, కమిటీ సభ్యులు నెల్లూరువాసి శ్రీనివాస ప్రభుతాలుపూరుల ఆధ్వర్యంలో శుక్రవారం లండన్ నగరంలోని బ్రిటీష్ పార్లమెంట్‌లో పార్లమెంట్ సభ్యురాలు వాలరీవాజ్ సమక్షంలో దివాళీ ఉత్సవాల సందర్భంగా పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు, శారదమ్మలను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతు బ్రిటీస్ ఇండియన్ తెలుగు సంస్కృతి సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏటా సాంస్కృతికవారసత్వ ఉత్సవాల్లో భాగంగా ప్రముఖ తెలుగు పండితులను సత్కరించుకోవటం జరుగుతుందన్నారు. ఈ ఏడాది గరికపాటి వారిని సత్కరించుకోవటం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. బ్రిటీష్ పార్లమెంట్‌లో ఇటువంటి సత్కారానాలను చేసుకోవటం భారత దేశానికి జరిగే సత్కారంగా తాము భావిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పని చేస్తేనే పంచాయతీలకు ఆదాయం

- అధికారులకు నుడా చైర్మన్ కోటంరెడ్డి సూచన

నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 17,ప్రభాతవార్త: క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు కష్టపడి పని చేస్తేనే పంచాయితీలకు ఆదాయం వస్తుందని నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఎల్‌ఆర్‌ఎస్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని.లే అవుట్ దారులకు అవగాహన కల్పించాలని సూచించారు.శుక్రవారం నుడా కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి డిప్యూటీ ఎంపిడిఒ, డిఎల్‌పివో, పంచాయతీ కార్యదర్శులులతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడారు. ల్యాండ్ రెగులైజేషన్ స్కీమ్ పై ప్రధానంగా అధికారులతో ఆయన చర్చించి పలు సూచనలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ప్రతి లేఔట్ ను చట్టబద్ధం చేసుకునేందుకు ఎల్.ఆర్.ఎస్ ఉపయోగపడుతుందని ఆయన వెల్లడించారు. ప్రజల సౌలభ్యం కోసం సీఎం చంద్రబాబు నాయుడు ఈ స్కీమ్ ను అందుబాటులోకి తీసుకొచ్చారని వివరించారు. మంత్రి నారాయణ సహకారంతో నుడా అభివృద్ధి చెందుతుందన్నారు. తీసుకొచ్చేందుకు ఆయన ఎంతగానో కృషి చేశారని తెలిపారు.చాలా మంది ఈ స్కీమ్ ను సద్వినియోగం చేసుకోవడంలో నిర్లక్ష్యంగా ఉన్నారని తెలిపారు. నుడా పరిధిలోని కొన్ని ప్రాంతాలలో ఎల్‌ఆర్‌ఎస్ స్కీము ను సద్వినియోగం చేసుకోవడం లేదన్నారు. అలాంటి లేఔట్ దారులను గుర్తించి. ఎల్లారీస్ స్కీంను ఉపయోగించుకుండేలా చూడాలని సూచించారు. ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవను హెచ్చరించారు. ప్రజా సేవలో మనమంతా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ పథకం ద్వారా భూముల చట్టబద్ధత సాధించడం వల్ల నగరాభివృద్ధి, ప్రణాళికాబద్ధమైన నిర్మాణం, భవిష్యత్తు వసతుల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నుడా సెక్రటరీ అల్లంపాటి పెంచల రెడ్డి. ఆఫీసర్ హిమబిందు, కాలేషా, ఏపీవో చంద్ర, ఏవో. రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇప్పుడు హైటెక్ సిటీ గురించి ఎలా మాట్లాడుకుంటున్నామో, భావితరాలు గూగుల్ గురించి అలా మాట్లాడుకుంటాయి

నెల్లూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త -వైద్యం నెల్లూరు నగరంలోని హరనాధపురంలో గల తన క్యాంపు కార్యాలయంలో ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మీడియా సమావేశం నిర్వహించారు. అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ప్రపంచం లోనే అతి పెద్ద డేటా సెంటన్ మన నవ్యాంధ్రప్రదేశ్‌కు రావటం అత్యంత సంతోషకరమని అన్నారు. అందరం కలిసికట్టుగా దేశాన్ని రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. గూగుల్ ఆంధ్రకు వచ్చిందని గర్వపడాల్సింది పోయి వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. డేటా సెంటర్ ఆంధ్రప్రదేశ్‌కి రావ డంత